

చిన్న క్రిమి ఆహారం తీసుకుని వెళ్ళడం చూసాము...సత్యం తెలిసింది

అభయ ఫౌండేషన్ లో మొట్టమొదట మేము అందరం బాలచంద్ర స్వామీజీని చూసాము. అభయ ఫౌండేషన్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ స్వార్థ పూరితమైన ప్రపంచంలో నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న స్వామిజీ గురించి తెలుసుకున్నాము.

తల్లిదండ్రులు ఉన్నా...పిల్లలు చెడు దారిన పోకుండా వాళ్ళకంటూ ఒక జీవనోపాధి కల్పించాలన్న సంకల్పంతో ఏమి ఆశించకుండా ఉచిత శిక్షణ అందిస్తుంది అభయ ఫౌండేషన్.

అభయ ఆనంద నిలయంలో మహిళా సాధికారత కేంద్రంలో జూన్ 18 వ తేదీ నాడు బ్యూటీషియన్ తరగతులు ప్రారంభం అయ్యాయి.

మేము 20 మంది గ్రామీణ ప్రాంతాల నుండి బ్యూటీషియన్ కోర్సు నేర్చుకోవడానికి వచ్చాము. నేను నాతో పాటు మరొక 5 మంది యువతులు మా వూళ్ళు దూరంగా ఉండటం వల్ల అభయ హోమ్ లో ఉండి పోయి నేర్చుకుంటున్నాము.

19న బాలచంద్ర స్వామిజీ బ్యూటిషన్ టూల్ కిట్స్ అందరికి అందించారు . ఆరోజు వారు మాకు సూక్తులు, శ్లోకాలు, పద్యాలు ఉపయోగిస్తూ జీవిత సత్యాలు అలాగే మరెన్నో గొప్ప విషయాలు చెప్పారు.

ప్రతి రోజు తరగతులకు ముందు వందే మాతరం చేసుకుంటాము. తరగతులను మంచి మాట తో ప్రారంభిస్తాం. బ్యూటీషియన్ లక్ష్మి మేడం మాకు హైబ్రోస్ చెయ్యడం, ఫేషియల్ ప్రాముఖ్యత, ఎలా చెయ్యాలి

అన్నది తెలుసుకుని మా స్నేహితుల మీద సాధన చేసాము,పెడిక్యూర్,  ఢీ ట్యాన్, గోల్డెన్ ఫేషియల్, థ్రెడింగ్, హైబ్రోస్, వాక్స్, మ్యానిక్యూర్ మొదలగు నైపుణ్యాలు శ్రద్ధగా నేర్చుకున్నాం.

ప్రతి రోజు ఆశ్రమంలో ఉదయం లేచిన దగ్గర నుండి యోగా చేయడం, కాలకృత్యాలు తీర్చుకోవడం, కర్మ యోగా, ప్రార్థనా శ్లోకాలు నేర్చుకోవడం, పుస్తక పఠనం, డైరీ వ్రాయడం, భోజన మంత్రము చెప్పడం, సాయింత్రం భజన చేయడం, మా పనులు మేము చేసుకోవడం ఇలాంటి  మంచి అలవాట్లు ఎన్నో నేర్చు కుంటున్నాము. తరగతులు జాతీయ గీతంతో ముగిస్తున్నాము

ఇంటికి వెళ్లే సమయంలో రోడ్డు మీద  చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి గొడుగులను అందించాము. వాటిని అందుకున్న చిరు వ్యాపారులు చాలా ఆనందపడ్డారు

ఒక రోజు స్వామీజీ ఒక చిన్న కీటకమును చూపించి...అది ఎంతో దీక్షతో తన ఆహారాన్ని తీసుకుని వెళ్తుంది అన్నది చూపించి...తద్వారా జీవితం గురించి చెప్పారు.

ఇలా ప్రతి రోజు మాకు ఉపయోగ పడే జీవనోపాధి...జీవిత నైపుణ్యాలు ఎన్నో నేర్చుకుంటున్నాము.- చైతన్య, విద్యార్థిని, బ్యూటీషియన్ కేంద్రం, అభయ ఆనంద నిలయం